రాజ్య సభ ప్రతిపక్ష నాయకులు శ్రీ అరుణ్ జైట్లీ గారి వ్యాసం

ఫిబ్రవరి 22, 2014

# భారత రాజ్యాంగ రూపకల్పన

**-అరుణ్ జైట్లీ**

రాజ్య సభ ప్రతిపక్ష నాయకులు

ఫిబ్రవరి 20, 2014 నాడు రాజ్య సభకు ఇప్పుడు పదవీ విరమణ చేస్తున్న సభ్యులకు వీడ్కోలు సభ ఏర్పాటు చేసారు. మామూలు తంతుతో పాటు ఈ వీడ్కోలు సన్నివేశంలో ముఖ్యమైన అంశం ఏమిటంటే భారత రాజ్యాంగ రూపకల్పనపై తతారు చేసిన 'సంవిధాన్' అనే సీరియల్ లోని కొన్ని అంశాలను ప్రదర్శించారు. ఈ సీరియల్ ను రాజ్య సభ టీవీకోసం తీసినది, రాజ్య సభ కార్యవర్గం దానికి సహాయం చేసింది.

ఈ సీరియల్ కు ఇటీవలి కాలంలో భారత చలనచిత్ర రంగంలో పేరుమోసిన శ్రీ శ్యాం బెనెగల్ దర్శకత్వం వహించారు. శ్యాం బెనెగల్ గారు రాజ్య సభకు నియమింపబడిన సభ్యులుగా ఆరేండ్లపాటు మా సహ సభ్యులుగా వ్యవహరించారు. చలన చిత్ర పరిశ్రమలో, నాటక రంగంలో పేరొందిన నటులు దానిలో నటించారు. పది భాగాలుగా తీసిన ఆ సీరియల్ ను ముందుగా రాజ్య సభ టీవీలో ప్రసారం చేస్తారు. ప్రతి భాగం ఒక గంట పాటు ప్రసరింప బడుతుంది.  ఆ సీరియల్ ను తీసేందుకు పార్లమెంటు కేంద్ర హాలు యెక్క నమూనాను ముంబై లోని ఒక స్టుడియోలో సృష్టించారు. వస్తువులు, ఫోటో ఫ్రేములు, వేదిక, కేంద్ర సభా మందిరంలో ఉండేట్టువంటి ప్రత్యేకమైన ఫాన్లు అన్నీ ఆ నమూనాలో ఉన్నాయి.  నటులు ఆ సందర్భంగా ఏర్పాటుచేసిన అసెంబ్లీకి అధ్యక్షత వహించిన డాక్టర్ రాజేంద్ర ప్రసాద్, రాజ్యాంగ నమూనాను తయారు చేసే బృందానికి అధ్యక్షత వహించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, జవహర్లాల్ నెహ్రు, సర్దార్ పటేల్, మొహమ్మద్ అలీ జిన్నా, గోబింద్ బల్లభ్ పంత్, రాజకుమారి అమ్రిత్ కౌర్, మౌలానా అబుల్ కలాం ఆజాద్, ఎన్ గోపాలస్వామి అయ్యంగార్ ల పాత్రలు పోషించారు. సభలో జరిగిన వాదనలు, చర్చలు, ప్రసంగాలను ఆ అసెంబ్లీ లో జరిగిన చర్చల నుండి సంగ్రహించారు.

ఆ సీరియల్ లోని కొన్ని అంశాలను ముందుగానే చూసినందున, ఈ సీరియల్ లోని భాగాలను ఎప్పుడు ప్రసారం చేస్తారా అని ఎదురు చూస్తున్నాను, భారత రాజ్యాంగ రూపకల్పనపై ఈ సీరియల్ ఒక అద్భుతమైన

కధను తెరపైకి తెస్తుందనే విషయంలో నాకు ఎటువంటి సందేహమూ లేదు. ఈ చరిత్రను పుస్తకములో కంటే తెరపై ఇంకా మెరుగ్గా తీర్చిదిద్ద గలరు. రాజ్య సభ దీనికైన పూర్తీ ఖర్చును భరించడం వలన, ఈ విషయంలో లాభం గడించాలనే అభిలాష లేనందున, ఇది చాలా గొప్ప ఆశయానికి సోపానం అవుతుంది, రాజ్య సభ టీవీలో ఒక సారి ప్రసారం చేసిన తరువాత దానిని ఇతర మాధ్యమాల ద్వారా, అంటే దూరదర్శన్, ప్రైవేటు ప్రసారాల ద్వారా విస్తృతంగా ప్రసరించ బడుతుంది. ఈ అంశంపై ఆసక్తి గలవారికి ఇది తప్పక చూడవలసిన సీరియల్. ముఖ్యంగా ఎన్నికైన రాజకీయ ప్రతినిధులు, రాజకీయ వాదులు, పత్రికా విలేఖరులు, విద్యా వేత్తలు, విద్యార్థులు ఈ సీరియల్ తప్పక చూడాల్సినది. దీనిని చివరుకి యూ ట్యూబు లో కూడా అందుబాటులో  ఉంచితే దానిని ప్రపంచ వ్యాప్తంగా ప్రజలు చూడగలుగుతారు.

'ప్రధాన మంత్రి' అనే సీరియల్ యెక్క భాగాలను ప్రైవేటు ప్రసారం ప్రసరిస్తున్న తరుణంలో, చరిత్రను టీవీల ద్వారా ప్రసరించడం, దానిపై ఆశక్తి కలిగిన వారికి ఇది ఒక విద్యావకాశంగా పరిణమిస్తుంది. ఒక వేళ 'ప్రధాన మంత్రి', 'సంవిదాన్' సీరియళ్ళు ప్రజాదరణను పొందితే, భారత దేశంలో దాని సొంత చరిత్ర చానల్ కు నాంది పలికినట్టే.

✶✶✶✶✶